

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం 30 జనవరి 2025 4 పేజీలు




# ఆన్లైన్ బెట్టింగులతో... ఆగమవుతున్న జీవితాలు..!




- బెట్టింగులలో యువకులే ఎక్కువ.. ఉద్యోగుల్లోను వ్యసనం..
- అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న వైనం...!!
- అప్పుల పాలై ఆగమవుతున్న కుటుంబాలు....

2లో




సూర్య కామారెడ్డి

ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లతో జీవితాలు ఆగమవుతున్నాయి. వ్యసనాల బారిన పడి యువత ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. బెట్టింగ్ యాప్ లు ఫోన్ తెరవ గానే రకరకాల పేర్లతో దర్శనమిస్తున్నాయి. వెబ్ సైట్లలో 100 రూపాయలు పెడితే 1000 రూపాయలు ఇస్తామని ఆశ చెప్పి ఉన్నదంతా దోచుకుంటున్నారు.




# ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

- ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల
- ఫిబ్రవరి 27న పోలింగ్
- మార్చి 3న ఓట్ల లెక్కింపు

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజ కవర్గానికి ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. కరీంనగర్ ,నిజామాబాద్, మెదక్ ,అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ,కరీంనగర్ ,నిజామాబాద్, మెదక్ ,అదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ఖమ్మంవరంగల్,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది.ఫిబ్రవరి 3న వీటికి సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.ఫిబ్రవరి 27న పోలింగ్. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కానుంది.

# భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

- హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఉపాధ్యాయులు
- విద్యార్థులకు మెరుగైన వైద్యం సేవలు అందించడానికి చేరుకున్న వైద్య సిబ్బంది

సూర్య ఎల్లారెడ్డి

(వివరాలు 2లో)



# -అనిశా వలకు చిక్కిన లింగంపేట ఎస్సై సుధాకర్

- 12 వేల 500 లంచం తీసుకుంటుండగా
- రెడ్ హ్యాండ్‌గా పట్టుకున్న ఏసీబి అధికారులు
- నాలుగు నెలల్లో ఇద్దరు ఎస్ఐలను పట్టుకున్న ఏసీబీ

సూర్య లింగంపేట్



కామారెడ్డి జిల్లా లింగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుధాకర్ బుధవారం అనిశా వలలో చిక్కుకున్నారు.వివరాలు ఇలా ఉన్నాయి వాహనాలు కొనుగోలు అమ్మకాలు చేసే వ్యాపారి దొడ్ల నవీన్ గౌడ్ లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన వడ్ల కొండేష్ దగ్గర కారును కొనుగోలు చేశాడు.ఇట్టి కారుకు ఫైనాన్స్ ఉన్నదని చెప్పక పోవడంతో నవీన్ గౌడ్ కొండేష్ కు ఇచ్చే డబ్బులు ఆపాడు ఇట్టి విషయంలో వడ్ల కొండేష్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అప్పటికే నవీన్ గౌడ్ నిజాంబాద్ జిల్లాకు చెందిన కారు కన్సల్టెన్సీ స్వామికి కారును విక్రయించాడు లింగంపేట్ పోలీస్ స్టేషన్లో నవీన్ గౌడ్ పై చీటింగ్ కేసు నమోదైంది.ఇట్టి విషయంలో ఎస్సై సుధాకర్ దొడ్ల నవీన్ గౌడ్ ను డబ్బులు డిమాండ్ చేయడంతో నేను నిజాంబాద్ జిల్లా కేంద్రానికి చెందిన వాహనాల కన్సల్టెన్సీ తులసి స్వామికి విక్రయించానని చెప్పడంతో లింగంపేట్ ఎస్సై సుధాకర్ తులసిస్వామితో సంప్రదింపు జరిపి డబ్బులు డిమాండ్ చేయగా అతను ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు బుధవారం మధ్యాహ్నం నిజాంబాద్ పట్టణ కేంద్రంలోని వినాయక నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద తులసి స్వామి లింగంపేట్ ఎస్సై సుధాకర్‌కు (మిగతా 2లో)




# పోక్సో కేసు లో నేరస్తునికి 05 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష

## - 10 వేల జరిమానా విధింపు - ఎస్పీ సింధుశర్మ వెల్లడి

సూర్య కామారెడ్డి

బాలికపై లైంగిక దాడి కేసు (పోక్సో) లో నేరస్తుడు అయిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా, 54 సం,, గల వ్యక్తికి 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి గౌరవ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ గురువారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. దేవనిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక గ్రామానికి చెందిన 10 ఏళ్ల మైనర్ బాలిక 2020 సెప్టెంబర్ 27 న ఇంటి బయట అడుకుంటున్న చిన్నారిపై కామారెడ్డి మండలం,రాజీవ్ గృహ కల్ప (మిగతా 2లో)



# ఆన్లైన్ బెట్టింగులతో... ఆగమవుతున్న జీవితాలు..!

**(మొదటి పేజీ తరువాయి)**

యువకులు ఉద్యోగులు అదే పనిగా ఆన్లైన్ గేమ్ లలో ఆడి అప్పుల పాలవుతున్నారు. లోన్లు తీసుకుని మరీ బెట్టింగ్ చేస్తూ ఉన్నదంతా పోగొట్టుకొని అప్పులు ఇచ్చిన వారి వేధింపులు తాళ లేక లోలోపల కుమిలి మండలంలో పలువురు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు జరుగుతున్నాయి.

**- బెట్టింగులలో యువకులే ఎక్కువ..**

ఆన్లైన్ బెట్టింగులలో తొందరగా డబ్బు సంపాదించడం కోసం కొందరు యువకులు అడ్డదారి తొక్కుతూ ఆన్లైన్ గేమ్ లలో బెట్టింగులు పెట్టి అప్పుల పాలై ఆర్థికంగా చితికి పోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగ రంగాలు అనే తేడా లేకుండా ఇప్పుడు ఈ ఆన్లైన్ బెట్టింగ్ అన్ని రంగాలకు పాకింది. బెట్టింగులు పెట్టి కుటుంబాలు బలైన సంఘటనలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

**- పోలీసులు మేధావి వర్గాలు మోటివేట్ చేస్తున్నా....**

తమ పిల్లలకు తల్లి దండ్రులు ఇస్తున్న స్వేచ్ఛను పిల్లలు సన్మార్గంలో కాకుండా వక్రమార్గంలో వాడేసుకుంటున్నారు. తమకు నచ్చిన ఆలోచనే కరెక్టని, తాము నమ్మిన సిద్ధాంతమే సరైనదనే అనాలోచిత నిర్ణయాలతో అడ్డగోలుగా చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. వ్యసనాలకు బానిసవుతున్న యువత తమకు తెలియకుండానే నిండా ఊబిలో కూరుకుపోతున్నారు. వారే కాకుండా తమ కుటుంబాన్ని కూడా ఆ ఊబిలోకి లాగేస్తున్నారు. పోలీసులు, మేధావి వర్గాలు ఎంతగా మోటివేట్ చేస్తున్నా యువతలో ఎందుకనో మార్పు రావడం లేదు. ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట పడటం లేదు.

# డబుల్ బెడ్ రూమ్స్ ఇద్దరికే పంపిణీ చేసి చేతులు దులుపుకున్న ఎమ్మెల్యే

## - అర్హులైన వారికి మొండి చేయ్యేనా - ధర్నాలో లబ్ధిదారుల ఆరోపణ

## - లబ్ధిదారులకు నచ్చేచెప్పి ధర్నాను విరమింపచేసిన ఆర్డీఓ మన్నె ప్రభాకర్

**సూర్య ఎల్లారెడ్డి**



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలని లబ్ధిదారుల ధర్నా చేశారు ,ఎల్లారెడ్డి పట్టణ పరిధిలోని సోమార్ పెట్ బైపాస్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఆదివారం ఎమ్మెల్యే, మదన్మోహన్ చేతుల మీదుగా ఇద్దరు లబ్ధిదారులకు, నామ మాత్రమే పంపిణీ చేశారని. మిగతా, అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయడం, లో ఆంతర్యం ఏమిటని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపిక అయినా లబ్ధిదారులు బుధవారం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి అధికారులను నిలదీసారు దాంతో అధికారులు పట్టించుకోకపోవడంతో అధికారుల తీరుపై లబ్ధిదారులు బాధపడుతూ తాసిల్దార్ కార్యాలయం ముందు రోడ్డుపై ధర్నా చేస్తున్నట్లు లబ్ధిదారులు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో లక్కీ డ్రా పద్ధతిలో అర్హుల ను ఎంపిక చేశారని అందులో తాము కూడా ఎంపిక అయ్యామని ఎమ్మెల్యే పంపిణీ ప్రారంభించినప్పటికీ, తమకు ఎప్పుడు ఇస్తారు అని అడిగితే సమాధానం చెప్పేవారు కరువయ్యారని అర్హులైన లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. మెదక్ బోధన్ రహదారిపై ఇల్లు రాని లబ్ధిదారులు రాస్తారోకో నిర్వహించడంతో రోడ్డుకి ఇరువైపులా భారీగా వాహనాలు మోరాయించడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధర్నా విరమింపడానికి ప్రయత్నించగా, ఇండ్లు రాణి లబ్ధిదారులు రెవెన్యూ అధికారులు సమాధానం చెప్పాలని మొండి పట్టు పట్టడంతో,విషయం తెలుసుకున్న, ఎల్లారెడ్డి, ఆర్డీఓ మన్నె ప్రభాకర్, స్థానిక ఇన్చార్జి తహసిల్దార్ చరణ్ సింగ్ తో సంఘటన స్థలానికి చేరుకుని సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని హామీ ఇవ్వడంతో, లబ్ధిదారులు ధర్నా విరమించారు.

## కామారెడ్డి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా అనదపు కలెక్టర్

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి, బాన్సువాడ మున్సిపాలిటీల ప్రత్యేకాధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కామారెడ్డిలో మున్సిపల్ కమిషనర్ స్పందన, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. బల్దియాలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం బాన్సువాడలో అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

## విఓఏ ల బాధ్యతల గురించి అవగాహన

**సూర్య రాజంపేట**



రాజంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలను యూనిసెఫ్ హైదరాబాద్ నుండి వచ్చిన బీవీ. సుబ్బారెడ్డి బుధ వారం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, పోషణ విషయాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు ఇచ్చారు. పిల్లలకు సమతుల ఆహారం అందించడం, వ్యాధుల నివారణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే పీర్ మెంటర్ మరియు VOA బాధ్యతల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, VOAలు అన్నపూర్ణ, శ్యామల, భవాని, గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య మాక్లూర్**

తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల మాక్లూర్, దాస్ నగర్ లో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ధాత్రిక వెంకటేశ్వరరావు తెలిపారు. కళాశాలలో కామర్స్ సబ్జెక్టును బోధించడానికి మహిళా అధ్యాపక అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పీజీలో 55% మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని,నెట్,సెట్,పీహెచ్డీ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు.వచ్చే నెల 04-02-2025 వరకు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని, 05-02-2025 న ఇంటర్వ్యూ ఉంటుందని తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లతో మౌఖిక పరీక్షకు హాజరు కావాలని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య నవీపేట్**



మండల కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయంలో బుధవారం రోజున తెలంగాణ సమగ్ర శిశు ఉద్యోగుల సంఘం యొక్క 2025 క్యాలెండర్ ను మండల విద్యాశాఖ అధికారి సక్కి అశోక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సక్కి అశోక్ మాట్లాడుతూ.. సమగ్ర శిక్షణ పథకం కింద విద్యార్థులకు, ఉపాధ్యాయులకు విశిష్టమైన సేవలు అందిస్తూ విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని కవిత, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాకేష్, లక్ష్మీనారాయణ, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఐఎస్ , సిఆర్పి లు ఐఈఆర్పి , మెసేజర్ పాల్గొన్నారు.

## నేత్రాల రక్షణ కోసం నేత్ర పరీక్షలు చేయించుకోవాలి

**సూర్య బిక్కనూర్**



నేత్రాల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ నేత్ర పరీక్షలు చేయించుకోవాలని, మండల నేత్ర వైద్యులు డాక్టర్ రవీందర్ చెప్పారు. బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమున్నవారికి మందులు పంపిణీ చేసి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రాల రక్షణ కోసం ఆకు కూరాలని, పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## అమావాస్య సందర్భంగా ఎడ్లబండ్లు బోనాలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో బుధవారం మౌని అమావాస్య సందర్భంగా పలువురు ఎడ్లబండ్లు.బోనాలను తీయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామంలో చూడడానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మౌని అమావాస్యకు బోనాలు ఎడ్ల పండ్ల ప్రదర్శన చేయడం అలవాటు తెలిపారు.

## అనిశా వలకు చిక్కిన లింగంపేట ఎస్సై సుధాకర్

**(మొదటి పేజీ తరువాయి)**

12 వేల 500 రూపాయల లంచం ఇస్తుండగా మాటు వేసిన అవినీతి నిరోధక శాఖ డిఎస్పి శేఖర్ గౌడ్ రెడ్ హ్యాండుగా లింగంపేట ఎస్సై సుధాకర్ ను పట్టుకున్నట్లు సమాచారం.గతంలో పనిచేసిన లింగంపేట ఎస్సై అరుణ్ ను ఐలాపూర్ గ్రామానికి చెందిన చిన్నపాటి ఘర్షణ విషయంలో కేసు నమోదు చేసి స్టేషన్ బెల్ కోసం బాధితుల వద్ద పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డిఎస్పి శేఖర్ గౌడ్ రైటర్ రామస్వామి,ఎస్సై అరుణ్ లను పట్టుకున్నారు. లింగంపేట్ పోలీస్ స్టేషన్ లంచాలకు కేరాఫ్ గా మారడంతోనే నాలుగు నెలల్లో ఇద్దరు ఎస్సైలు అరుణ్,సుధాకర్ లు అవినీతి నిరోధక శాఖకు పట్టుబడ్డారని పలువురు అంటున్నారు.

## భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

### - హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఉపాధ్యాయులు

### - విద్యార్థులకు మెరుగైన వైద్యం సేవలు అందించడానికి చేరుకున్న వైద్య సిబ్బంది

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్,బాలుర, ఉన్నత పాఠశాల,లో మంగళవారం మధ్యాహ్నం, భోజనం తదనంతరం, విద్యార్థులకు అస్వస్థత కావడంతో విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాణిక్యం పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి ఏడవ తరగతి ఎనిమిదవ తరగతి 9వ తరగతి పదవ తరగతి ఈ చెందిన,14 మంది విద్యార్థులకు భోజన అనంతరం అస్వస్థత గురికావడంతో ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించనున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## పోక్సో కేసు లో నేరస్తునికి 05 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష

**(మొదటి పేజీ తరువాయి)**

వడ్లూరు గ్రామానికి చెందిన షేక్ కరీం అలియాస్ కరిముల్లా బాధిత బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో అమె ఏడుస్తూ తీవ్ర భయాందోళనకు గురై రోజువారి మాదిరిగానే మధ్యాహ్నం ఒకటి గంటలకు బీడీ కారుకనకు వెళ్లి సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు జరిగిన విషయాన్ని చెప్పడంతో 2020 సెప్టెంబర్ 27న స్థానిక దేవునిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలు, వైద్య నివేదికను పరిశీలించిన న్యాయ మూర్తి నిందితులపై మోపిన నేరం రుజువు అయిందని 05 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10 వేలు జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి కామారెడ్డి డిఎస్పి లక్ష్మీనారాయణ, సోమనాథం, , ఎస్ఐ జ్యోతి, పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ శేషు కోర్టు లో సాక్షులను ప్రవేశపెట్టిన ప్రస్తుత కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి , ప్రస్తుత ఎస్ఐ రాజు , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ దేవి చంద్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## కామారెడ్డి జిల్లా కెద్రంలో ఉపాధ్యాయ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య

**సూర్య కామారెడ్డి**



టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉదయం కామారెడ్డి జిల్లా కేంద్రం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్ లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు వాకింగ్ చేస్తున్న టీచర్ల తో కలిసి ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య వాకింగ్ చేశారు. తనను ఎమ్మెల్సీ గా గెలిపిస్తే టీచర్ల సమస్యలు ఖచ్చితంగా పరిష్కారం చేయిస్తానని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో TPUS జిల్లా అధ్యక్షులు పుల్గం రాఘవరెడ్డి తోపాటు తపస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదు

**- విద్యుత్ నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, కామారెడ్డి**



రానున్న వేసవిలో నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు నోడల్ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో పర్యటనలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల ఆదేశించారు. ఈ మేరకు, తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ పరిధిలోని 16 జిల్లాల్లో నియమిత నోడల్ అధికారులు ఈ నెల 29న తమ ప్రాంతాల్లో విద్యుత్ పరిస్థితిని పర్యవేక్షించున్నారు. ఈ నేపథ్యంలో కామారెడ్డి సర్కిల్ నోడల్ అధికారి బి. శ్రీనివాస్ (ఎస్ఈ, క్వాలిటీ కంట్రోల్) కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో 29న కామారెడ్డి సర్కిల్ కార్యాలయంలో వేసవి కార్యాచరణ ప్రణాళిక (Summer Action Plan) సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో, నోడల్ అధికారి తన పరిధిలోని ట్రాన్స్కో అధికారి, సర్కిల్ ఎస్ఈ, ఇతర సంబంధిత విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఇందులో పురోగతిలో ఉన్న పనులు, చేపట్టవలసిన చర్యలు, లోడును సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళికలు తయారుచేసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. విద్యుత్ సరఫరా మెరుగుపరిచే క్రమంలో, కామారెడ్డి 220 కేవీ సబ్ స్టేషన్ నుండి దోమకొండ 132 కేవీ సబ్ స్టేషన్ వరకు కొత్తగా 132 కేవీ లైన్ (14.7 కి.మీ.) రూ.4. 2 కోట్లు వ్యయంతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కొత్త లైన్ ద్వారా: దోమకొండ 132 కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు132 కేవీ బిక్నూర్ సబ్ స్టేషన్ పరిధిలోని అన్ని సబ్ స్టేషన్లకు దోమకొండ, బిబిపేట్, మాచారెడ్డి, పాల్వంచ, బిక్నూర్, రామారెడ్డి మండలాల గ్రామాలకునిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుబాటులోకి వస్తుందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ట్రాన్స్కో, డిస్కం డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవినిపల్లి లింబాద్రిగుట్టలో ఘనంగా ఉత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి గ్రామ శివారులో ఉన్న లింబాద్రిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మౌని అమావాస్య సందర్భంగా బుధవారం ఆలయంలో ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి ఉత్సవమూర్తులను డప్పు చప్పుల మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మౌని అమావాస్యను పురస్కరించుకొని గ్రామం నుండే కాకుండా వివిధ గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పరమేశ్వర్ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నూతన తెలంగాణ సిపిఎం రాష్ట్రకార్యదర్శిగా జాన్ వెస్లీకీ ఘనసన్మానం

**సూర్య, కామారెడ్డి 25**



సంగారెడ్డి లో జరిగిన సిపిఎంరాష్ట్ర 4 రోజుల పాటు జరిగిన రాష్ట్ర మహా సభల అనంతరం సిపిఎం నూతన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనటువంటి కామ్రేడ్ జాన్ వెస్లీకి కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ వర్గం కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ సిపిఎం నూతన కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎన్నిక కావడం రాష్ట్ర రాజకీయాల్లో చారిత్రాత్మక ఘట్టమన్నారు. సిపిఎం లో సమరశీల పోరాటాలు మిలిటెంట్ ఉద్యమాలు నడపడంలో జాన్ వెస్లీ గారు ముందుంటున్నారన్నారు. అటువంటి నాయకుని రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకోవడం రాష్ట్రంలో ఉన్న బడుగు బలహీన వర్గాలు రాష్ట్ర ప్రజానీకం తరఫున ఉవ్వెత్తున ఉద్యమాలు జరుగుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## సంతాయి పేట్ మాఘ అమావాస్య జాతరలో అపశృతి

**- ఈత రాక బాలుడి మృతి**

**సూర్య, కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల్ సంతాయి పేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. మాఘ మాస జాతర సందర్భంగా. పరమేశ్వరి గుడికి వచ్చిన సంతాయి పేట్.గుడి తండకు చెందిన శేఖర్(16) అతని స్నేహితుడు రాజు గుడి పక్కనే ఉన్న కొలనులో స్నానానికి వెళ్లి . ఈత రాకపోవడం వల్ల నీటమునిగి శేఖర్ చనిపోవడం జరిగిందని మృతుని తండ్రిరాజు అబ్బాయి పక్కనే ఉన్న వాళ్ళ తల్లిదండ్రులకు తెలియజేయగా. వెతికి తీసే వరకు ప్రాణాలు వదిలేశాడు. రాజుకి మృతుడు శేఖర్ తోపాటు కూతురు ఉన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఈ విషయమై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చెక్ డ్యామ్ మంజూరు - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**సూర్య, మోపాల్**



నిజామాబాదు జిల్లా మోపాల్ మండలంలోని తనకుర్తి గ్రామానికి చెక్ డ్యామ్ మంజూరు చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ విండో చెర్మన్ సూర్య రెడ్డిమాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తన కుర్తి గ్రామానికి మహాదశ ప్రారంభమైందని అన్నారు గతంలో డి. శ్రీనివాస్ ఎమ్మెల్యే, మంత్రి గా ఉన్న సమయంలో ఈ గ్రామాన్ని అభివృద్ధి చేసాడని మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ద్వారా తనకుర్తి గ్రామానికి, 3కోట్ల 57లక్షలు వ్యయంతో చెక్ డ్యామ్ మంజూరు అయిందని, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ వలన గ్రామములో గ్రౌండ్ వాటర్ పెరిగి తాగునీరు, పంట పొలాలకు, పశు పక్షాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని గ్రామం సస్యశ్యామలంగాఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమం సాయి కుమార్, విజయ్, కిషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామర్థ్యాలకు తగిన బోధన చేయాలి

**-కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి**

**సూర్య, లింగంపేట్**



విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి అన్నారు. బుధవారం లింగంపేట మండలంలోని బోనాల్, బోనాల్ తండా పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించి అటెండెన్స్ రిజిస్టర్, యుడైస్ ప్లస్ లో ఉన్న విద్యార్థుల సంఖ్య వెరిఫికేషన్ చేశారు. ప్రతినెల తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పిల్లలకు విద్యార్థులకు రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని వంట నిర్వాహకులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న విద్యార్థులకు అపార్ ఐడిని జనరేట్ చేయడం పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా క్లాస్ రూమ్ టీచింగ్ అబ్జర్వేషన్ చేసి విద్యార్థులకు సామర్థ్యాలకు తగిన బోధన చేయాలని,విద్యార్థుల హాజరు పెంచాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శశికాంత్,రజిని ప్రియ,సిఆర్పి సత్యనారాయణ, ఉపాధ్యాయులు,చంద్ర ప్రకాష్, సంజీవ్,శైలజ, అమరేశ్వరి పాల్గొన్నారు

## జాతీయ స్థాయి టెన్నికాయిట్‌కు ఎంపిక

**సూర్య, భీమగల్**



జాతీయ స్థాయి జూనియర్ టెన్నికాయిట్ పోటీలకు బడా భీమగల్ విద్యార్థులు ఎంపికయ్యారు. పాఠశాల కు చెందిన పి. కీర్తి సుధ ఎంపికయ్యారు. కీర్తిసుధ ఈ నెల 31 నుండి ఫిబ్రవరి 3 వరకు తమిళనాడు స్టేట్ చెన్నై నగరంలో జరిగే జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీల్లో తెలంగాణ స్టేట్ తరపున పాల్గొంటారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థిని పీడీ భూపతి, ప్రధానోపాధ్యాయులు కృష్ణస్వామి, వీడీసీ సభ్యులు సాయిబాబా, బాలరాజ్, జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రవిగౌడ్, మల్లేష్ గౌడ్ అభినందించారు.

## ఫ్లెక్సీలు తొలగించాలి

**సూర్య, భీమగల్**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పట్టణం లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ వై. రామకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. మెదక్, నిజామాబాదు, ఆదిలాబాద్, కరీంనగర్ గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయుల నియోజక వర్గాల నుండి తెలంగాణ శాసన మండలికి ఎన్నికల షెడ్యూల్ ను ఎన్నికల కమిషన్ బుధవారం సాయంత్రం విడుదల చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రకటన విడుదల అయిన వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని కమిషనర్ తెలిపారు. రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన కటౌట్లు, హోర్డింగ్ లు, బ్యానర్లు, జెండాలు, పోస్టర్లు, గోడలపై రాతలు రాయడం అనుమతించబడవని పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో 24 గంటల్లో తొలగించాలని లేకుంటే ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## టూ వీలర్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం తప్పనిసరి

**- జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి**

**సూర్య, కామారెడ్డి**



కామారెడ్డి జిల్లాలో రవాణా శాఖ ప్రమాదాల సంఖ్యను తగ్గించే లక్ష్యంతో, కళాబృందం ఆధ్వర్యంలో ఆర్ టి ఏ కామారెడ్డి ఆఫీస్ నందు జాతీయ రహదారి భద్రత మాసోత్సవలలో భాగంగా ఆర్జదారులను ఉద్దేశించి జిల్లా రవాణా అధికారి కె. శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తు హెల్మెట్ దారణ, సీట్ బెల్ట్ అవశ్యాకతను వివరించారు. ఇట్టి అవగాహనా కార్యక్రమంలో మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ జె. శ్రీనివాస్ మరియు రవాణా శాఖ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు. జాతీయరహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ అఫ్రోజుద్దీన్ దోమకొండ క్రాస్ రోడ్ నందు బైక్ ర్యాలీ ద్వారా హెల్మెట్ అవశ్యకతని పౌరుల కి తెలియజేసారు. నాగిరెడ్డిపేట్ గ్రామం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలనందు సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రీఛార్డసన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులని ఉద్దేశించి మాట్లాడుతు ప్రతి విద్యార్థి తల్లితండ్రులుకు రహదారి నియమాలు చెప్పి వాటిని ఆచరణలో పెట్టేలా ఆచరించేలా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడికి అమ్మ ఫౌండేషన్ సభ్యుల చేయూత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని కాచాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధునీకరణకు గ్రామానికి చెందిన అమ్మ ఫౌండేషన్ సభ్యులు చేయూత అందించారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం 35 వేల రూపాయలతో టేబుల్, ఉపాధ్యాయులకు 6 కుర్చీలు, పాఠశాలకు వాల్ పెయింటింగ్, విద్యార్థులకు ప్రైవేట్ స్కూలు తరహాలో ఐడి కార్డులు అందించారు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు వైద్య సంపత్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలలో తమవంతుగా సౌకర్యాలను కల్పించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అమ్మ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్, లింగం, రాజు, శ్రీకాంత్, ప్రేమ్ రాజ్, ముదాం శ్రీధర్, చంద్రశేఖర్, శ్రీరామ్ శేఖర్, భూమయ్య,పౌశాద్రి తదితరులు ఉన్నారు

## మాజీ సీఎం సోదరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**సూర్య, బిక్కనూర్**



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సోదరి చీటీ సకలమ్మ అనారోగ్యంతో ఈనెల 24వ తేదీన మృతి చెందిన విషయం తెలుసుకొని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బుధవారం హైదరాబాదులోని ఆమె నివాసంలో సకలమ్మ కుమారుడు చీటీ నరసింహారావును పరామర్శించారు. ఆమె మృతికి గల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చీటీ సకలమ్మ కుటుంబ సభ్యులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సంబరాలు

**సూర్య, మాక్లూర్**



ఏక కాలంలో లబ్ధిదారులకు నాల్గు రకాల పథకాల నిర్ణయాన్ని హర్షిస్తు మండలంలోని ముల్లంగి (బి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు,లబ్ధిదారులు సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి, పీసీసీ,పీఎసిఆర్, పీవీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. రైతులు,లబ్ధిదారులు జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విండో చైర్మన్ అశోక్ మాట్లాడుతూ నాల్గు రకాల పథకాలను మొదటగా ముల్లంగి (బి) గ్రామంలో లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందించడం గొప్ప విషయం అన్నారు. టీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే చేతల పార్టీ అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,రాజన్న,ప్రతాప్,ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య, భీమగల్**

డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వ్యక్తికి కోర్టు జైలు శిక్ష విధించినట్లు భీమగల్ ఎస్సై మహేష్ తెలిపారు. ఎస్సై మహేష్ తెలిపిన వివరాల ప్రకారం భీమగల్ పట్టణంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో భీమగల్ గ్రామానికి చెందిన విభూది దేవిదాస్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ కేసులో పట్టుబడ్డారు. బుధవారం అతడిని ఆర్మూర్ కోర్టులో హాజరుపర్చగా ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ రెండు రోజులు జైలు శిక్ష విధించారన్నారు.

# విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్‌పై, రోడ్ సేఫ్టీలపై అవగాహన కలిగి ఉండాలి

## - ఎస్పీ చైతన్య రెడ్డి

**సూర్య కామారెడ్డి**




వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలి, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తపనిసరిగా ధరించాలి అని జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపిఎస్ ఆదేశాల మేరకు కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఆద్వర్యంలో బుధవారం రోజున రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా దేవు ని పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఆర్కే డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు సేఫ్టీపై, ట్రాఫిక్ రూల్స్ పై పిపిటి ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి మాటాడుతూ..వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. దేశ భవిష్యత్ యువత చేతిలో ఉందని, తొందరపాటుతనంతో నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దన్నారు. తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ రోడ్ సేఫ్టీ పాటించేలా చూడాల్సిన బాధ్యత ఉందని, అతి వేగంతో, అజాగ్రత్తగా వాహనాలు నడపడంతో నడిపే వారితోపాటు ఎదుటి వారు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని తల్లితండ్రులకు తెలపాలని ఏఎస్పీ చైతన్య రెడ్డి తెలిపారు. విద్యార్థి దశ నుండే ట్రాఫిక్ రూల్స్ పై, రోడ్ సేఫ్టీ లపై అవగాహనా ఉండాలని, తల్లితండ్రులకు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని, రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, వాహనాలకు సంబంధిత పత్రాలన్నీ ఉంచుకోవాలని సూచించాలని తెలిపారు. ప్రస్తుత రోజుల్లో ప్రమాధాలు జరిగిన సందర్భాల్లో ప్రథమ చికిత్స సమయానికి అందక చాలా మంది మరణిస్తున్నరని, ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు గోల్డెన్ అవర్ ఉంటుంది అని ఆ గోల్డెన్ అవర్(గంట) సమయంలో సాధ్యమైనంత వరకు కష్టపడి ఆ వ్యక్తిని బతికించవచ్చని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు ప్రథమ చికిత్స అందించడం,హాస్పిటల్ కి తరలించి వారి ప్రాణాలు కాపాడడం ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ చైతన్య రెడ్డితో పాటు కామారెడ్డి పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి, దేవునిపల్లి ఎస్సై రాజు, ఆర్కే డిగ్రీ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ జైపాల్ రెడ్డి, సిబ్బంది మరియు కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పథకాలు అందజేయాలి

## - భాజపా నాయకులు.

**సూర్య**



తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టినటువంటి పథకాలు అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి అందజేయాలని బుధవారం రోజు భాజపా నాయకుల ఆధ్వర్యంలో తహసిల్దారు లత కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎంతోమంది అర్హులు ఉన్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానాలు నెరవేర్చకుండా ఇప్పుడు అనేక మైనటువంటి నియమాలు పెట్టి అర్హులైన పేదవారికి పథకాలు అందజేయకుండా కాలయాపన చేస్తున్నారని, గతంలో ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చాలని, రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి వారికి మాత్రమే లబ్ధి చేకూర్చే విధంగా ముందుకు వెళ్తున్నారని, అన్ని గ్రామాలలో ప్రతి ఒక్క లబ్ధిదారుడికి పథకాలు అందించే విధంగా పోరాడుతామని తెలియజేశారు. లబ్ధిదారులకు పథకాలు మంజూరు చేయలేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు వెళతామని మండల అధ్యక్షుడు నాగేళ్ల సాయికిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి యోగేష్, బీజేపీ నాయకులు వడ్ల బస్వరాజ్, గజేందర్, శ్రీనివాస్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో నాగుల్ గావ్ గ్రామ పంచాయతీ రికార్డుల విచారణకు హాజరైన సీసీఆర్ సభ్యులు

**సూర్య కామారెడ్డి**



గత సెప్టెంబర్ లో సమాచార హాక్కు చట్టం ద్వారా జుక్కల్ మండలంలో నాగుల్గావ్ గ్రామ పంచాయతీ రికార్డల తనిఖీ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా లోటుపాట్లను రిపోర్ట్ తయారుచేసి డిసెంబర్ లో జిల్లా కలెక్టర్ కు , జిల్లా పంచాయతీ అధికారి కీ తగిన సాక్ష్యాలతో అందించడం జరిగింది. జిల్లా పంచాయతీ గారి ఆదేశాల మేరకు 29/01/2025 రోజున డివిజనల్ అధికారి అధ్యక్షతన గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించడం జరిగింది. ఇట్టి విచారణకు గత సర్పంచ్ ని, పంచాయతీ కార్యదర్శులు, సీ సీ ఆర్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే గ్రామ పంచాయతీలో జరిగిన ఖర్చుల వివరాలను వాటి బిల్లులను అధికారులను పూర్తిగా పరిశీలించారు. వాటి గూర్చి పూర్తి సమాచారాన్ని సేకరించి తగిన విచారణ చేస్తాము అని తెలిపారు. గ్రామ పంచాయతీలో రికార్డు లు సమగ్రంగా లేవని సీ సీ ఆర్ సభ్యులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీ రికార్డులు తగిన స్థాయిలో లేకపోవడం కొసమెరుపు. ఉన్నతాధికారులు ఈ విషయంలో వీలైనంత తొందరగా రిపోర్ట్ తయారుచేసి జిల్లా అధికారులకు సమర్పిస్తామని ఏమైనా తప్పిదాలు జరిగితే కచ్చితంగా న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. సీ సీ ఆర్ సభ్యులు మాట్లాడుతూ ప్రజల్లో చట్టాల పట్ల అవగహాహన పెంచడం, సమాచార హాక్కు చట్టం గూర్చి ప్రజలకు తెలపడం వారిలో చైతన్యం పెంపోందిచడం సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. ఇట్టి సమావేశానికి సీసీర్ సెంట్రల్ కమిటీ సభ్యులు శివ, రత్నాకర్, గణేష్, జిల్లా ఇంచార్జి శ్రావణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ముజీబ్, సభ్యులు వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో బుధవారం లింగంపేట్ ఎమ్మార్పీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. మంద కృష్ణకు పద్మశ్రీ పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసారు. పలువురికి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గంగారం మాట్లాడుతూ 32 సంవత్సరాలుగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగల కోసమే కాకుండా వివిధ వర్గాల కోసం ఎన్నో ప్రజా ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. మందకృష్ణ మాదిగ సేవలు గుర్తించి పద్మశ్రీ పురస్కారం ప్రకటించినందుకు లింగంపేట్ మండల శాఖ తరపున కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాసాని సాయిలు, జిల్లా నాయకులు భూపతి,లెగ్గల రాజు,సంగమేష్, జగ్గయ్య, జంగం రాములు,పోచయ్య,శంకర్,రాపర్తి స్థాయిలు,చందు,సాయన్న,గణేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

## ఆయన విద్యార్థులను పరామర్శించిన బారాస నాయకులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థులు మద్యన్న భోజనం తినడంతో పలువురు విద్యార్థులు వాంతులు చేసుకోగా వారిని పాఠశాల సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అది మూలం సతీష్ కుమార్ గుప్త, అంబేద్కర్ యువజన నాయకుడు బబ్లు కలిసి అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ సి ఎస్ టి ప్రభుత్వ వసతి గృహాల్లో అంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్కూల్ లో చదువుతున్నారని ఆయన తెలిపారు బుదవారం పలువురు విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన కొద్దిపటికే వాంతులు చేసుకోగా వారిని హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న డాక్టర్ల తో మాట్లాడారు. విద్యార్థులకు ధైర్యం చెప్పారు ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం కుదుట పడుతుందని ఆసుపత్రి వైద్యులు చెప్పినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినపట్టినుండి విద్యార్థుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు మండిపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజనం విషయంలో , ప్రభుత్వ వసతి గృహాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బబ్లూ తోపాటు పాల్గొన్నారు

# తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ పట్టణానికి చెందిన నేషనల్ టెంట్ హౌస్ యజమాని అజ్మతుల్లా కు నాలుగు ఏండ్ల క్రితం భూమి అమ్మినట్టు రియాజ్, అర్షద్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. బుధవారం వారు విలే కరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. తాము విక్రయించిన భూమి పై తమకు హక్కులు ఉన్నాయని పట్టణం కి చెందిన కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. నాలుగు ఏండ్ల క్రితం తాము అవసరం కొరకు సుమారు ఐదు వందల గజాలు అజ్మత్ కు విక్రయించడం జరిగిందని చెప్పారు. పట్టణం లోని పాత వాటర్ ట్యాంక్ వద్ద తము విక్రయించిన భూమిలో ఇతర సభ్యులకు ఎలాంటి హక్కులు లేవన్నారు. కేవలం ఓనర్ షిప్ సర్టిఫికెట్ తీసుకొని ఒక ప్లాట్ ను వారు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అవి తప్పా వారి వద్ద ఎలాంటి డాకుమెంట్స్ లేవని ఏమైనా ఉంటే పక్కా వివరాలతో ముందుకు రావాలని, అనవసరంగా కొనుగోలు చేసిన వ్యక్తులపై తప్పుడు ఆరోపణలు చేయొద్దని సూచించారు. ఈ సమావేశం లో రియాజ్, అర్షద్ కుటుంబ సభ్యులు నసీమ్, ఫహీమా, తస్లిమ్, ఫర్వీన్, బేబీ తబస్సుమ్ పాల్గొన్నారు.

# యువతి మృతికి కారకులైన ఇద్దరి అరెస్టు

**సూర్య మాక్లూర్**




యువతి మృతికి కారకులైన ఇద్దరిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఏసిపి ఎల్.రాజా వెంకట్ రెడ్డీ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం అలూర్ మండలం కల్లెడ గ్రామానికీ చెందిన అయేషా ఈ నెల 10 వ,తేదీన మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించడం జరిగింది. మెండోరా మండలం సావెల్ గ్రామానికీ చెందిన నల్ల వివేక్ అను వ్యక్తి ఒక సంవత్సరం నుండి అయేషా ను ప్రేమిస్తున్నాడు. అట్టి యువకుడితో సన్నిహిత్యం కారణంగా ఆమె గర్భం దాల్చింది. ఇట్టి విషయం యువతి వివేక్ తో చర్చించి అతని సలహా మేరకు గర్భం తొలగించుకోవాలని నిర్ణయించుకొని వివేక్ తన గ్రామానికి చెందిన పి.ఎం.పి డాక్టర్ అయిన హరికృష్ణ చారిని సంప్రదించి ఇట్టి విషయం చెప్పగా అతను ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి గర్భాశ్రవనికి అన్వాంటెడ్ కిట్ మాత్రలు ఇవ్వగా అట్టి మాత్రలు యువతకి అదే రోజు వివేక్ ఇవ్వగానే మాత్రలు వేసుకోగా తదుపరి మూడు రోజుల తర్వాత యువతికి కడుపునొప్పి,బ్లీడింగ్ రాగా గర్భశ్రవం జరిగింది. అదే రోజు రాత్రి తల్లి ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా గర్భాశ్రవం వలన కిడ్నీ,లివర్ ఇన్ఫెక్షన్ అయ్యిందని మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తీసుకెళ్తుండగా యువతి మార్గమధ్యంలో మరణించడం జరిగింది. యువతి మరణానికి కారకులైన నల్ల వివేక్,నకిలీ పీఎంపీ హరి కృష్ణ చారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని ఏసిపి తెలిపారు. ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ ను,ఎస్ఐ రాజశేఖర్ ను ఏసిపి రాజావెంకట్ రెడ్డి అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సంబరాలు

**సూర్య మాక్లూర్**

ఏక కాలంలో లబ్ధిదారులకు నాల్గు రకాల పథ కాల నిర్ణయాన్ని హర్శిస్తు మండలంలోని ముల్లం గి (బి) గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులు,లబ్ధిదారులు సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి, పీసీసీ,పీఎస్ఆర్, పీవీఆర్ చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకున్నారు. రైతులు,లబ్ధిదారులు జై కాంగ్రెస్ జై రేవంత్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విండో చైర్మెన్ అశోక్ మాట్లాడుతూ నాల్గు రకాల పథకాలను మొదటగా ముల్లంగి (బి) గ్రామంలో లబ్ధిదారు లకు మంజూరు పత్రాలను అందించడం గొప్ప విషయం అన్నారు. టీఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే చేతల పార్టీ అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డి కీ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,రాజన్న,ప్రతాప్,ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.